# నీలకాంత

శ్రీమతి
కాకరపర్తి వరలక్ష్మి

## 1

గాజు పువ్వులూ లతలూ తళతళా మెరుస్తున్నాయ్. అందులో ఉన్న దీపాలతి కాంతివంతాలై ఆ కాంతిని నలుదెసల చక్కని విధంగా వెదజల్లుతున్నాయ్. ఆస్థాన గాయకుడు తీయగా పాడుతున్నాడు. ఆ పాటలో సభలో నున్నవారందరి హృదయాలూ కరిగి తేనె సోనలలై సొంపారుతున్నాయి. ప్రతీ వ్యక్తీ ఆనందంతో ఊగిపోతున్నాడు. ఏదో ఎరుగని సుఖసుషుప్తిలోకి వెళ్లిపోతున్నాడు. గాయకుడు కూడా తన గానంలో లీనమయి ఊగిపోతున్నాడు.

కాని....రాజకుమారి నీలాసుందరికి మాత్రం ఆనందం కలుగలేదు. పైగా ఏదో అశాంతి ఏర్పడింది. ఆ సంగీతంలోని మధురశబ్దాలవల్ల. ఆమె కోసలాధిపతి నరేంద్ర మహారాజు మొదటి కుమార్తె. రాజకుటుంబమునకు తగిన సౌందర్యమూ, సౌశీల్యమూ కల యువతి లలామ. చిన్ననాటి నుండీ అల్లారుముద్దుగానే పెరిగింది. కాని ఆమె వయసు వచ్చిన కొలదీ ఈ ప్రాపంచిక విషయాల నుంచి తప్పుకో చూచేది. ఆమె సదా ఏదో వేదనలలో తపించిపోతూంటుంది. కిల కిలలాడే రంగు రంగుల ప్రకృతి కాని, మధుపాలూ మందారాలూ ఆడుకునే ఆట కాని, నెమలి రాజు నృత్యం కాని ఆమె కానందాన్ని కాని, ఆత్మశాంతిని కాని యివ్వలేక పోయాయి. జలక్రీడలూ, వనవిహారాలూ ఆమె తలచనే తలచదు. లలిత వస్త్రాలూ, కాంచన రత్నసంచితాలూ ఆమె భావనల కతీతాలు. ఆమె ఏదో కోరుకుంటున్నది. అది ఆమెకే స్పష్టంగా తెలీదేమో? పోనీ వివాహం చేద్దామంటే వివాహమంటే ఏమో అర్థం చేసికోలేదు. ఆ నిమీలిత నయనాలు భావ్యకిరణాలతో.... దుఃఖాంకిత జలబిందువులతో నిండిపోతాయే కాని ఆనందమే నాడూ ఆ నీలపు నయనాల్లో గోచరించలేదు. తండ్రితో కాని, చెల్లెండ్రతో కాని, చెలులతో కాని మాటాడదు ఏదో గ్రంథపఠన. లేదా ఆలోచన. లేదా దుఃఖం నటం.

సకల భోగభాగ్యాలకూ నిలయమైన అంతఃపురంలో ఆమె ఏ సుఖమూ, శుభమూ, ఆనందమూ అనుభవించ లేకపోయింది. యౌవనంతో పరిహాసమాడుతూ పదునారవ సంవత్సరం కూడా ప్రవేశించింది. వసంతం ఏతెంచింది. వనప్రియం కూహూయంటుంది. మదాళి ఝంకారం ఉంది. రాజకుమారి ఆనందం మాత్రం రాలేదు. నాటి నుంచీ మహారాజు కుమార్తె విషయమై తగు శ్రద్ధ తీసుకోసాగాడు. అనేకమంది గాయకుల్నీ, కవులనూ, చిత్రకారులనూ, నటులనూ నియమించాడు. చివరకు నిరాశే ఎదురయింది. ఎవరు తన పుత్రికానందాన్నివ్వగలరో ఆతనికే కుమార్తెనిచ్చి వివాహం చేస్తానని రాజ్యమంతా చాటింపించాడు.

దేశదేశాల నుంచీ కళాజీవులెందరో వేంచేశారు. కాని ఏ వ్యక్తీ నీలకానందాన్నివ్వలేదు, నిరాశతో వెనుదిరిగి పోయారంతా.

రాజు దుఃఖంలో మునిగిపోయాడు. కన్నకుమార్తె సుఖాల్ని సృష్టించలేని మానవుడా తను? తన రాజ్యమేల? రాజ్యాధికారమేల? కుమార్తె యిలా కునలేని తీరుగా ఉంటే హృదయమెలా ఉంటుంది? కారు చీకటిలో.... కాలసర్పంలా కనుపించిందతనికి కుమార్తె జీవితం. రోజులు గడుస్తున్నాయ్! మార్పు ఏ మాత్రం రాలేదా రాజు హృదయభారానికి.

## 2

అంతఃపురం కలకలలాడుతోంది. ఆనందసూచకంగా భేరీ మ్రోగుతోంది. మంగళవాద్యాలు వినిపిస్తున్నాయ్! కోటలో అందరూ ఆనందంగా తిరుగుతున్నారు. ఆ రోజు నీలాదేవి పదునేడవ జన్మదిన మహోత్సవం. కోటలోని లతాంత సందోహాలు సుగంధాలు విరజిమ్ముతున్నాయి.

పన్నీటితో అభ్యంగన మొనర్చి, మేలిన పాలు ధరించి, వజ్రాల ఆభరణాలు మెరిసిపోతుండగా చల్లని చందమామలా వచ్చి తన హంసతూలికా తల్పం మీద కూర్చున్నది. ముఖం మాత్రం గంభీరంగా ఉన్నది. సంతోష చిహ్నాలు కాని, తృప్తిగాని గోచరించవా వదనారవిందంలో.

జన్మదినపు కానుకలిచ్చేందుకు తండ్రి వేంచేశాడు.

"నీలా!"

"ఏం నాన్నగారూ?"

"నేడు నీ జన్మదిన మహోత్సవం తల్లీ! ఈ కానుకలన్నీ ఆనందంగా స్వీకరించు."

"అవి నేనేం చేసుకోటానికి?"

మహారాజొక్కమారు వాటిని చూశాడు. నిజం! ఆ రత్నాల హారాలలో నేమున్నది? కాఠిన్యం తప్ప. ఆ విచిత్ర లలిత దుకూలాల నేమున్నది? కేవల ప్రభామోహ చాపల్యాలు తప్ప. ఇవన్నీ తనను ఈ నగ్న సత్యాల నుండి దూరానికి తీసుకుపోతున్నాయా? ఈ అమూల్యాంబరాభరణాలు లేనిదే తను రాజు కాజాలడు. వాటికి దాసుడు తాను. కూతురు ప్రశ్నకు జవాబు తనకూ తెలుసు. కాని చెప్పలేనివాడు. పైగా మహారాజు భోగభాగ్యాలనుభవించటానికే జన్మిస్తాడు. కాని ఇలాంటి పారమార్థిక చింతలకోరకు జన్మించడు. కాబట్టే, తానా మాటను కలలోనైనా తలచకూడదనివాడు. అందుకే బదులు చెప్పనే లేదు.

"పోనీయి తల్లీ! నీకేం కావాలో కోరుకో."

నిర్వికారంగా తండ్రి ముఖం చూస్తోంది నీల.

"నాకా? నాకేం కావాలి నాన్నా? శాంతి కావాలి! ఆనందం కావాలి."

"అదెలా లభిస్తుంది? చెప్పు తల్లీ! నా ప్రాణం యిమ్మన్నా యిస్తాను."

"నీ ప్రాణం ఎందుకు నాన్నా? ఆ అడవులలోనైనా ప్రశాంతి లభిస్తుందేమో చూచి వస్తాను. నేడు పోయి రావాలని ఉన్నది. మీ అనుజ్ఞ?"

"అలాగే ప్రియసఖితో వెళ్ళు. ఏర్పాట్లు చేయిస్తా!"

తిరస్కృతి కానుకలతో పాటు మహారాజు కేవలంగా విడలిపోయాడు. ఇన్నాళ్ళకు నీలాదేవి కొక్క కోర్కె జనించిందట! చక్కని రథంలో.... సంధ్యాగమనంతో నీలాదేవి ఆరామాలకు పయనించ సాగింది. ఎందుకో? ఏమో? ఆమె నయన యుగళి పరితపిస్తూంది. చెట్లూ చేమలూ, గట్లూ పుట్టలూ దాటి పోతున్నారు! దూరాన ఏదో చక్కని నిరాడంబరమైన మందిరం కన్పించ సాగింది. అక్కడ కాషాయ వస్త్రధారులు కన్పట్ట సాగారు. అంతకంతకు అది దగ్గరయింది. దాని ప్రక్కనుంచే రథం దాటిపోతున్నా నీలాదేవి ఆ కాషాయ వస్త్రధారులనే చూడ సాగింది. ఆ మందిరం వైపు తదేక దృష్టితో చూడసాగింది. ఆమె ముఖంలో కొలదిగా మార్పు కలిగింది. ఆత్మలో ఏదో లభించిన ఆనందం తరగ లెత్తింది. ఆ మందిరంపైన ఎన్ని చిలుకలు! ఎన్ని గోరువంకలు! ఆ దుప్పి ఎంత బాగున్నది! దుప్పి మాతృత్వ మెంత చూడ ముచ్చటగా నున్నది? తాను యిన్నాళ్ళుగా తపించిన దేదో అది నేడు కొలదిగా రూపొంద సాగింది. ఈ ఆలోచనలతో పాటు రథం కూడా పయనించింది.


నీలాదేవి కిక విహారం విసుగెత్తింది. రథం వెనుదిరిగింది. తిరిగి ఆ మందిరం కనిపించింది.

ఆమె కేదో తెలియని తృప్తి ఆవహించింది. రథం కోట చేరింది. నీలాదేవి వడి వడిగా నడిచి హంసతూలికాతల్పం చేరుకుంది. నీలాంబరాలు విడిచి ఆ కాషాయవస్త్రపు దుస్తులు ధరించి నిలువుటద్దంలో తన రూపాన్ని చూసుకున్నది. ఇన్నాళ్ళూ ఈ రంగు పవిత్రతా, ఆనందమూ తెలియనే లేదే? వా రెవ్వరో ఎక్కడో ధరించి ఉంటే దాని అందం తెలిసింది నేడు. అలాంటి మందిరాల్లో ఉన్న పుణ్యమూర్తులిలాంటివి ధరిస్తారు గాబోలు! ఆ రాత్రి ఆమె ఏలనో కన్నీరు రాల్చలేదు. నిద్రలో కూడా చిరునవ్వు నవ్వుతూనే ఉంది. నీలాసుందరి చిరునవ్వు వేయి పువ్వులై అంతఃపురం అంతటా వ్యాపించింది.

## 3

ప్రాచీకాంత తన ఇరుల కురులను ముడిచి కొప్పు పెట్టుకోసాగింది. ఎర్రటి తిలకాన్ని దిద్దుకుంది. తారలన్నీ ఆమె అరుణారుణ హస్తాల కాంతుల్లో యిమిడి అదృశ్యమయ్యాయి. జగతి కాంతివంత మయింది. మేలుకొలుపులతో పాటు మేలి స్వప్నాలతో రాజకుమారి నీల నిద్రనుంచి లేచింది. కాలకృత్యాలు దీర్చి జలకమాడి శుభ్రవస్త్రాలు ధరించింది. వీణను తీసి సారించింది. ఇంతవరకూ బాధగా తోచిన ఆ వీణానాదాల్లో ఏదో ఆకర్షణ కనుపించసాగింది. అయినా ఏదో బాధను ధ్వనించింది. దుఃఖం పెల్లుబికింది. తన కోర్కె లేమో తనకే తెలీకపోతే ఎలా? తన జీవితం ఇలా విడమర్చి చెప్పలేని కోరికల గిజిగాని గూడులా అంతుపడదు గదా? ఇలా తలచుకుంటూ రెండు బాష్ప కణాలు రాల్చింది.

ఇంతలో అచటికి కేతెంచిన మహారాజు ఆమెను చూచాడు. ఆమె కన్నీటికి విస్మయం



నీల సవినయంగా వందన మాచరించినది

చెందాడు. తాను విన్న వార్తకు విరుద్ధంగా ఈమె ఇలా ఉన్నదేం?

నీలాదేవి ప్రియసఖి చెప్పిన వార్తప్రకారం రాకుమారి అరణ్య విహారంలో చూచిన మందిరమందున్న వారిలో అధికార్ని రప్పించాడు మహారాజు. అతని తోడ్కొనే నీల వద్దకు వచ్చాడు. ఆ మందిరం....ఒక బౌద్ధ విహారం. అందు నేకులు బౌద్ధ భిక్షువులు పవిత్ర జీవనం చేస్తుంటారు. దాని అధికారి నేడు జయదేవుడు. అతడే నేడు నీల సమక్షానికి వచ్చాడు. మహారాజుతో సహా రాజ్యమంతా ఎవరికోసం కలవరపడుతూన్నదో ఆమె ముందున్నాడు నేడు జయదేవుడు.

“అమ్మా నీలా! గురుదేవునికి నమస్కరించు.”

నీల సవినయంగా అభివందన మాచరించినది. ఆశీసులయ్యాక రంతా.

నీల సోగసుగా కన్నెత్తి జయదేవుని చూచింది, నిన్న....సంధ్యలో చూచిందీతన్నే! తననే పనిగా చూచిందికూడా ఈతనేకదూ? మహారాజు చిరునవ్వుతో అన్నాడు:

“నీలా! నిన్న సాయంసమయం—నీ పయనంలో నీవు చూచిన మందిరం ఒక బౌద్ధారామం. అందులో అహింసాయుత జీవితాలు గడిపే భిక్షువు లుంటారు. వారి జీవితాలతి పవిత్రాలు. వారందరికీ మిన్న ఈ జయదేవుడు. ఆ ఆరామంగూర్చి ముచ్చటించితే నీకేమన్నా ఆనందం కలుగుతుందేమో నని పిలిపించాను” అని మహారాజు వెడలిపోయాడు.

ఏకాంతం. అధోవదనయై ఉన్న నీల తన తెలి నీలి కండ్లెత్తి జయదేవుని చూచింది. చిలుక పలికింది:

“మీ రెవరూ?”

“నేనా రాకుమారీ! బౌద్ధ మఠాధికారిని. పేరు జయదేవుడు.”

“మీ రేం చేస్తుంటారు?”

“భిక్షాటనం. ఆ భిక్షతోనే జీవిస్తాం. అహింస మా ముఖ్య ధర్మం.”

“ఆ భిక్షాటనంలో మీరు స్వేచ్ఛగా తిరుగుతారు కదూ?”

“అవును రాకుమారీ!”

“అంటే అలా....ఆ చిలుకలా...” అంటూ ఎగిరిపోతున్న రామచిలుకను చూపించింది నీల. జయదేవుడు మాటాడలేదు.

“జయదేవ్! నేనూ మీలా స్వేచ్ఛగా భిక్షాటనం చేయకూడదూ?”

“రాకుమారీ! ఆ తలపే రాకూడదు నీకు. రాజవంశంలో జన్మించావు. రాజభోగా లనుభవించాలి. గృహస్థాశ్రమం స్వీకరించాలి. ధీరులయిన తనయులను పొందాలి. మహారాణి వవ్వాలి. కాని మావలె భిక్షాటనం తగదు.”

“కాని ఈ రాజ్యభోగాల్లో, ఈ మేడల అంతస్తుల్లో ఆనందమే లేకపోతేనో దేవా?”

“ఆనందమే లేదనలేవు రాకుమారీ! ఈ భవనాల్లోనూ, ఆరామాలలోనూ, మందిరాల్లోనూ ఆనందం సమంగానే ఉన్నది. కాని నీ మనసే ఐహిక సుఖాలపై లగ్నం కాలేదు. ప్రకృతి విరుద్ధంగా....ఎన్నో తరాల ఆచారాలకు విరుద్ధంగా నీ కీ భోగభాగ్యాల కలకలం ఆడంబరం సౌఖ్యంగా లేదు. నీ మనసు వీటి కతీతమైన శక్తులతో చేయబడిందేమో?”

“నా మనసెటువంటిదో చెప్పగలవా జయదేవ్?”

“రాకుమారీ! ఏవిధంగా చెప్ప గలను? నేను సర్వజ్ఞుణ్ణి కాను. కేవలం బౌద్ధ భిక్షువును. పర ప్రాణాన్ని హింసించకుండా జీవిస్తూ బ్రతుకును ప్రశాంతితో గడుపుకుంటూన్న కేవల వ్యక్తిని మాత్రమే: అయినా చెప్పగలనేమో! విను: నీ హృదయం అతి కోమలం. అందులో తీయని కోర్కెలూ, ఐహిక వాంఛలూ, పారమార్థిక వాంఛలూ మిళితమైనవి. కొన్ని శారీరక సుఖాలాశిస్తున్నవి! కొన్ని మోక్ష సాధన .... ఈ మాయామేవ జగతిని కాలదన్ని శాశ్వత సుఖాలపైపు మరలుతున్నవి! ఈ ఉత్కృష్టకల ఉద్దండ సంగ్రామానికి నీ హృదయం తాళలేక పోతూంది. దుఃఖపూరిత మవుతూంది. వేదనకు కారణం అవుతూంది. ఒకే ఒరలో రెండు కత్తు లిముడుతాయా? నీలా!”

“అసంభవం. నాలోని కోర్కెలకు కూడా ఒక నిర్దుష్టమైన రూపం ఎలా వస్తుంది? తృప్తి ఎలా కలుగుతుంది దేవా?”

“నీలాదేవి! ఋతు రీతు లనుసరించి ఇది మధురమైన వసంతం. సర్వసంగ పరిత్యాగిని కూడా చలింపచేయగల ఆమని ఇది. కోయిల కుహూః మంటే ఎంత హాయిగా ఉంటుంది? వీటిలో నున్న ఆహ్లాదాన్ని గ్రహించు నీలా! నీ కోర్కెలు కేవలం ఐహిక వాంఛలయితే ఈ విశాల మనోజ్ఞ విశ్వంలో మాధుర్యా లనుభవించు లేదా సన్యసించు, ఇంతకు మించి తరుణోపాయం కానరాదు.”

జయదేవుని కళ్ళు రెండూ మిలమిలా మెరిసాయి—ఆ క్షణం. ముఖం ఎంతో అందంగా ఉంది. నీలలో దాగిఉన్న అవ్యక్తమైన కోర్కెలు నెమ్మదిగా మేల్కొనసాగినయ్. ఇదివరకు కామెకు అనంద మంటే తెలిసేదే కాదేం? ప్రతీదీ తనకు వింతగా న్నుండేది. దుఃఖాన్ని కలిగించేది. నేడు ఇలా మారుతూన్న దేమి మనసు? ఏమి చిత్రమో యిది?

## పని మార్పు

మంచి రద్దీగావుండే స్థలంలో ఒక స్త్రీ తన కారును ఆపు చేసింది. కారు వదలడానికి ఆమె నానా తంటాలు పడుతూంటే వెనుక కారులో వుండే ఆసామీ ఫూరికే తెగ హారన్ కొడుతున్నాడు. ఆమె కారుదిగి వెనకాతల గోడవచేసే ఆసామీ వద్దకు వెళ్ళి యిలా అంది:

‘మీ హారన్ నేను మోగిస్తూ వుంటానుగా! కాస్త అలా వచ్చి నా కారు స్టార్టు అయ్యేట్టు చూడండి?’

ఇలా అనుకొంటూ నీలాదేవి జయదేవుని మోము పరికించసాగింది. యౌవనంతో మోహపూర్వకంగా ఆహ్వానిస్తున్నట్లుందా మోము. రాకుమారి నీలాదేవి ఇదివరకెన్నడూ ఇలాంటి వ్యక్తు లుంటారని వీరి వీక్షణాలిలాగే ఉంటాయనీ ఎరుగదు. మహా కావ్యాల్లో మోహమూర్తు లందరూ, కథానాయకు లందరూ చేత కరవాలమూ, గళాన్నల దుస్తులూ, కంఠాన రత్నహారాలూ ఉన్న వాళ్ళు, వాళ్ళు భిక్షువులు కారే! పాపం! రాకుమారి కిదొక వింత సమస్యగా తయారయింది. కలవరపడింది. “జయదేవ్! నేటికి సెలవు దయచేయండి. అభివందనాలు” అంటూ వెళ్ళి శయ్యజేరి ఆలోచించసాగింది. జయదేవుడు మెల్లగా కోట దాటాడు.

## 4

అంబాల అరుణోదయం. అందరు భిక్షువులూ త్రిరత్నాలను వల్లిస్తున్నారు. గంటలు వినిపిస్తున్నయ్. ఒకరొకరే సన్యాసు లందరూ మఠం వదలి భిక్షాటనానికి బయలుదేరి పోయినారు. అది అరణ్యమధ్యంలో ఉండటం మూలాన దగ్గరలో నున్న పట్నాలను కాని, పల్లెలను కాని చేరాలంటే చాలా సమయం కావాలి. అరుణోదయాన్నే బయలుదేరితే రెండుఝాములవేళకు కాని మళ్ళీ మఠం చేరనే లేరు. అధికారి జయదేవుడుమాత్రం ఏమీ చేయనక్కరలేదు, పదిలంగా ఆశ్రమంలోనే ఉంటాడు. నిజాని కాతడు భిక్షువు కాడు.

# దేనికదే

ఒక పాతకాలం రైతు రు. 500 లు అప్పుకోసం చిన్న పట్టణంలోని భూమి తనఖా బ్యాంకుకు వెళ్ళాడు.

"అప్పు ఎంతలో తీరుస్తారు" అని బ్యాంకు మేనేజరు అడిగాడు.

రైతేమీ సమాధానం చెప్పలేదు. అంచేత మేనేజరు హామీ ఏదేనా వుందా అని అడిగాడు.

"పదెకరాల పొలం వుంది" అన్నాడు. మేనేజరు సంతృప్తిపడి అప్పు యిచ్చాడు.

ఒక నెల పోయిన తర్వాత రైతు రూ. 1500 తీసుకు వచ్చి యివ్వవలసిన అప్పు తీర్చేశాడు. మిగిలిన డబ్బు జేబులో పెట్టుకుంటూ తిరిగి వెళ్ళిపోతూంటే మేనేజరు అతనిని పిలిచి యిలా అన్నాడు:

"మిగిలిన డబ్బు మా దగ్గరే దాచుకోకూడదూ? అతను ఒక్కసారి వింతగా చూస్తూ" అనుమానంతో యిలా అన్నాడు:

"మీకా కెన్ని ఎకరాల పొలం వుంది?"

---

చక్కని రాజకుమారుడు. సకలవిద్యలూ నేర్చాడు. అనుకూలవతియైన రాకుమార్తెను న్వేషించాలనే ఆశయంతో బౌద్ధభిక్షువు వేషంలో తిరుగుతూండగా కోసల రాకుమారిని గురించి విన్నాడు. ఆమెను వివాహమాడాలనే కాంక్షతో ఈ ఆశ్రమంలో ఉండిపోయాడు. అందరి మన్ననలకీ యిష్టుడు. అందరి అనురాగాన్ని అందుకున్నాడు. నా కీర్తిని ఆశగా ప్రభావంతో ఆశ్రమంలో ఘనంగా తాని ప్పారు. అదీ కాక వృద్ధ మహాధికారి మరణించగానే ఆ అధికారమంతా అతని కిచ్చారు.

శరత్కాలం ఏతెంచింది. జయదేవుడు నీలాసుందరి భవనానికి వెళ్తున్నాడు. వస్తున్నాడు. ఆమె హృదయంలో అనురాగం వర్ధిల్లసాగింది. భిక్షువు దర్శనం, సంభాషణ, సాంగత్యం మూలంగా ఆమె సన్యసించటానికి బదులుగా ఐహిక వాంఛలలోకి వచ్చేస్తూంది. ఆమె నిపుడెలా మాట్లాడించాలో అందరికీ తెలుసు. ఆమె ఆత్మశాంతి సాధనలో విసుగు జెందిన మహారాజు కూడా ఈ భిక్షువును ప్రేమించసాగాడు. ఎవ్వరైతే నేం? తన పట్టి కానందదాత? అతని హృదయం ఆనందమంద సాగింది.

చక్కటి వనంలో జయదేవునితో ఏదో ముద్దుగా ముచ్చటిస్తూ నవ్వే తనయను చూచి ఎంతగానో మురిసిపోయాడు రాజు.

## 5

పద్మాలు క్రీనంగా ముకుళించుకొంటున్నాయి. దినకాంతుడు విషాదంగా తొలిగిపోతున్నాడు. గాడిదీ వీధులన్నీ పక్షి జాలంతో చూడ ముచ్చటగా నున్నయ్. సాయం సంధ్య అతి సుందరంగా ఉంది. తూర్పు దిక్కున ఇంద్రధనస్సు రంగు రంగుల చిరునవ్వు లొలకపోస్తూంది. చిన్న చిన్న మబ్బులు గగన పథాల్లో పయనిస్తున్నయ్. నీలాదేవి చక్కని పూతోటలో... జయదేవుని ప్రక్కన... పరవశయై నెమళ్ళ నృత్యం తిలకిస్తూంది. ఆ నీలాల నెమళ్ళు! పింఛం విప్పితే ఎంత బాగుంది? మబ్బు లధికమయ్యాయి. వర్షం వచ్చేట్టుంది. సౌదామినులు మెరిశాయి. నెమలి నృత్యంతోపాటు నీలా జయదేవుల హృదయాలు కూడా నృత్యం చేశాయి. ఆనంద తరంగ డోలికల్లో ఊగిపోతున్నయ్. నీలాదేవికి తీరని వ్యధలు అంతమవ మొదలిడ్డాయి.

ఇంతలోనే కుంభవృష్టిగా వర్షం కురవసాగింది. దాసీలూ, పరివారమూ చెల్లాచెదరయి పోయారు. గాలి పెద్ద పెట్టున వచ్చింది. చెట్లు భూమిని కౌగిలించుకొంటున్నయ్. జలం నదులై ప్రవహిస్తూంది. నీలా జయదేవ్‌లు మెల్ల మెల్లగా అక్కడే ఉన్న దేవాలయం చేరుకున్నారు. శ్రీకృష్ణభగవానుడు చిరునవ్వుతో స్వాగత మిచ్చాడు. బయట వర్షం అధికంగా ఉన్నది. నీలా జయదేవ్‌లు తడిసి పోయారు. చలితో వణికిపోతున్నారు. నీలా సుందరి నయనాల్లో జగదేకసుందర జయదేవుని నేత్రాలలో నీలా జాలి వెచ్చని నాన్ని....హాయి నిచ్చే వెచ్చని ప్రేమను వదులుకోసాగాడు.

కృష్ణభగవానుడు నవ్వుతూ దీవించాడు.

"నీలాసుందరీ!"

"జయదేవ్! ఎందుకు?"

"ముందు నా అపరాధానికి శిక్ష వేయమంటున్నా!"

"అపరాధం లేకుండగనే శిక్ష ఎలా ప్రభూ?"

"అపరాధం లేదేం? జయదేవ్. కేవలం భిక్షువు. కోసలాధిపుని తనయ....నీలాసుందరిని ప్రేమిస్తున్నాడు. ఇది వింటే నీలాదేవి ఏమంటుంది?"

"ప్రేమైక మూర్తి జయదేవ్‌కు తగిన వధువు కాదంటుందేమో?"

"కాదు నీలా! నే నెన్నటికీ నీకు తగిన వాణ్ణి కాను. నీ నిద్దుర ముఖంలో చిన్నారి రేఖకి ఉన్న సౌందర్యం అయినా నాలో లేదే?"

"ఊహూ! లేమూ?" అంటూ రెట్టించింది నీల.

"నీలా! నీ చక్కని హృదయంలో నాకు తావివ్వాలి. లేనిచో ఏమయిపోతానో?"

పలుకు ముత్యాలు దొర్లాయి. నీలాసుందరి పెదవులు అస్పష్టంగా ఏదో ఉచ్చరించసాగాయి. కెంపు మోవిబావుల కంకితమై మనోహరంగా ఉన్నాయి. ఆమె యావచ్ఛక్తి నంతా కూడదీసుకొంది. పులకించిపోయి జయదేవుని పలుకరించింది:

"ప్రభూ! ఇంతికన్న ఈ నీల కదృష్టమా?"

మరుక్షణం నీల జయదేవుని అక్కున చేరింది. హాయి ననుభవించింది. వెచ్చని కౌగిలిలో ఆమెలో నున్న దుఃఖాలన్నీ మాయమయ్యాయి. అతని మధు నక్షంపై నాలి తొలిసారి మోమరించింది. రెండు వలపులు పరిమళించాయి.

బయట వర్షం కొద్దిగా వెలిసింది. శ్రీకృష్ణుని నవ్వులా వెన్నెలలు విరిశాయి. ఇంతలో దాసీలు వచ్చారు. నీలాసుందరి జయదేవుని విడువలేక తన అంతఃపురానికి చేరుకుంది. నిండా రాగా నిలువుటద్దంలో నిక్కి చూస్తూ, సందడి వెన్నెల వైపు పరువులెత్తే మానవ సఖు వెన్నెలవోలె చిన్ని రాగం పాడుకొంటూంది. ప్రియసఖి ప్రక్కనే ఉంది. కంతో సంతోషం అంది నీల. "నా ఈ అశాంతి హృదయాన్ని ఈనా డొకరికి అంకిత మిచ్చేశానే సఖీ!"

"రాజకుమారీ! ఎవరు నీ హృదయసీమలో కాముమబ్బులు తొలగించారో నా కెరుకా?"

"జయదేవ్!" అంటూ సిగ్గుతో ఎరుపెక్కిన ఆ పసిడి కాంతుల చెక్కిళ్ళను మిల మిలా

(మిగతా 64 వ పేజీలో)

# ★ పులకరింత ★

(20 వ పేజీ తరువాయి)

పొగనే పట్టు దిండ్లలో దాచుకుంది నీలా సుందరి. చల్లగా అంతఃపురం అంతా వ్యాపించి అందరినీ ఆనందపరుచుతూ మహారాజుకి చేరింది వార్త! శుభ వార్త!

ఆనాడు కోసల రాజ్యం అంతా పండుగ చేసుకుంటూన్నది. ప్రతీ యింట ముగ్గులూ, తోరణాలూ అందంగా కూర్చబడ్డాయి. ప్రజలంతా ఉత్సవాలు జరుపుకుంటున్నారు.

కోట అలంకరించబడింది. పలురకాలైన దీపాలు రంగు రంగులుగా అమర్చారు. మంగళ తూర్యాలు మిన్నంటి వస్తున్నయ్. మహారాజు నరేంద్రు డెంతో సంతోషంగా ఉన్నాడు. తాను అన్నమాట ప్రకారం తన ముద్దులపట్టి పరిణయం జరిపించ తలచాడు. సుగంధం నలుదెసల పొగలు పొగలుగా వ్యాపిస్తూంది. పూలతోరణాల్లో.... పొన్న పూవులా పెండ్లి కుమార్తె అయ్యింది రాకుమారి నీల.

ఒక నాడు....కుమారుడు రెండు వత్సరాలకు పూర్వం.... ఈ నీలాసుందరి........ఇలా ఒక్క క్షణమైనా ఉన్నదా? అసలిలా ఈమె కిలకిలా నవ్వుతుందనే ఆశ ఎవ్వరికైనా ఉండేదా? ఈమె గతి ఏమవుతుందో ఎవ్వరూ తెల్పి చెప్పలేక పోయారుగా! ప్రణయాశల కలశంలా........ ఇలా పులకించి నవ్వే ఈ సుందరి నాటి దుఃఖాంకితమూర్తి నీలయేనా? ఏవ రామహాత్మ్యము? ఈ రాకుమారి నీలా అద్భుతమయం చేసింది! అహో! బౌద్ధ భిక్షువయి ఉండీ కూడా రాకుమారి నెలా ప్రేయసిని చేసుకోగల్గాడు? నీలాదేవి మాత్రం? బౌద్ధభిక్షువు నెలా తన ప్రణయాధినాథునిగా వించుకొంది? జయదేవ్ నిజంగా భిక్షువేనా? బ్రహ్మచర్యం చలించిపోయిందేం? రాకుమారి సౌందర్య ప్రభలే కారణమా? ఆనాడు రత్నాల ఆభరణాలు ఏ అందాన్నిస్తాయో ఆ అందానికి మెరుగు దిద్దే నాథుడెవడో ఏమో తెలుసుకోలేని నీల తిరస్కరించింది. నేడో? మోయలేనన్ని నగలతో, కమనీయ నీలాంబరాలు ధరించి ధగ ధగా మెరుస్తూ కిలకిలా నవ్వుతోంది రాకుమారి నీల! ఏవో అజ్ఞాత అస్పష్ట ఆవేదనల అంతాలను విరహిణి కాదు—ఎంత అనుభవించినా తనివి దీరని ఏవో మాధురుల విరహిణి. ఇలా రాజ్యంలో నీలా సుందరి మారుమ్రోగింది.

ఆ నీలాల నయనాల వెనుక ఎన్ని వలపుల జిగిబిగి కలలు! మధువుల స్వప్నాలతో పెండ్లి ముగిసింది.

భిక్షువూ, నరేంద్రుని జామాతా అయిన జయదేవ్ కళింగాధిపుని తనయుడనీ, అతని ఆశయసిద్ధి నీలను పరిణయ మాడేందుకే ననీ తెలిసింది నరేంద్రునికి. భగవానుడు తన మనోరథమును సరసంపు బాటలో నడిపించినందుకు సఫలీకృతమయినందు కెంతగానో ఉప్పొంగి పోయాడు. అరణ్య మధ్యంలో....రంగు రంగుల పక్షుల కలకలాల్లో ప్రకృతి హృదయంలో ఉన్న ఆ జయదేవుని ఆశ్రమాన్నే కోరుకున్నది నీల. అదే ఆమె మధురాల మెట్టినిల్లు! ప్రణయమూర్తు లిరువురూ అరణ్యంలో నూతనంగా నిర్మించబడ్డ ఆశ్రమంలో పాదము లుంచారు. దినాలు ఆనందంగా గడిచి పోతున్నయ్!

వివాహితుడైనా జయదేవ్ నే గురుగావు భావించారా ఆశ్రమవాసులు. జయదేవుడు... నీలాసుందరీ ప్రియుడు....కళింగాధిపుని తనయుడు....పగడంపు మోవి విప్పి బోధ చేస్తూంటే నీలాదేవి కూడా వచ్చి వినేది. అందులో లీనమయ్యేది. ఆమె ఏదో తృప్తితో నిట్టూర్చేది. విభావరీ ఒడిలో....మధురంపు ముద్దుమోవి ముఖాల్లో సోలిపోయేది. జయదేవుని సమక్షంలో ఆమె మైమరచి పోయేది.

అతని బోధనలకూ....లాలనలకూ మధ్యను ఏదో తనకు తెలీని వ్యథను చూచి భయపడేది. కాని అది విరహమేనని జయదేవ్ నుంచి వినగానే ప్రియుని మనోజ్ఞ హృదయంలో ఏకమై పోయేది. ఆమెనే ఆరాధ్య దేవతగా చూచుకొంటూ....ఆమె కాహ్లాదము కలిగించటమే తన జీవిత పరమావధిగా ఎంచుతూ అంకిత మయిపోయాడు జయదేవుడు.

సరస సాయంసమయ మనోజ్ఞ సుఖవాగుల్లో సుమాల మాలలు రెండు పిలుస్తున్నయ్ నీలా సుందరిని.

"నీలా సుందరీ!"

"ఏం ప్రభూ?"

సుమమాలలు కంఠసీమలు చేరాయి. జలదాల చాటున జాబిల్లిని చూచి ప్రియుని ప్రియ వక్షం చాటున నీలా సుందరి నవ్వింది. ప్రకృతే పులకరించిం దన్నట్లుగా.

# ప్రఖ్యాత....

(16 వ పేజీ తరువాయి)

పురుషునివలెనే ఆయన జీవితం గడిపారు. ఒక పల్లెలో గుడిసెలో నివసిస్తూ హాలెండ్ లోని జాండమ్ సముద్ర తీరంలో ఓడల నిర్మాణం నేర్చుకున్నారు. రష్యాకు నౌకా బలం చేకూర్చాలనే ఉద్దేశ్యంతో ఆయన యింకా కొంతమందితో నోడాన్ అడవులకు వెళ్ళి రాత్రింబగళ్ళు కష్టపడి పని చేశారు. తను ఒక్కడూ కష్టపడి రష్యాను బలవంతంగా చేసిన పీటర్ను ప్రతి రష్యావాడూ "ప్రఖ్యాత పీటర్" అని అభినందిస్తాడు.

కీర్తిశేషుడైన నార్త్ క్లిఫ్ ప్రభువు అంతర్జాతీయ ప్రఖ్యాతి గాంచిన "ది టైమ్స్", "డైలీ మైల్", "ఈవినింగ్ న్యూస్" పత్రికలకు చమటోడ్చి కష్టపడి పనిచేసి ఆధిపత్యాన్ని సంపాదించారు. చిన్నప్పుడు పెద్ద స్నేహితులుగానీ, తగిన ధనంగానీ ఆయనకు లేవు. కానీ కేవలం పరిశ్రమవల్లనే ఆయన పైకి వచ్చారు. పరిశ్రమ తనతో కూడా తనను అనుసరించే వారిని గొప్ప అంతస్తులకు తీసుకుపోతుంది. కేవలం పరిశ్రమ వలననే దేశాలు, నాగరికతల ఔన్నత్యం, చిరాయువూ పొంద గలిగేది. పనియందు అశ్రద్ధ, అగౌరవం వున్నచోట వినాశనం తప్పకుండా ప్రబలుతుంది.

పనియందు అశ్రద్ధవలననే రోమన్, గ్రీక్ నాగరికతలు నశించాయి. జూలియస్ సీజర్ కాలంనాటికి ప్రభుత్వపు భత్యాలు తింటూ వుండే సోమరులు 3,20,000 మంది వుండే వారట. వేలకొద్దీ యితర ప్రజలు అక్రమ మార్గాలవల్ల జీవితం గడపడం ప్రారంభించారు. దానికి పతనమే ఫలితమయింది.

మనం ప్రపంచంలో నాల్గవ మహా శక్తి దేశంగా రూపొందాలంటే పరిశ్రమపట్ల భక్తి గలిగి వుండాలి.

[మిస్టర్ "ఆంటోనీ అక్కారా" ఆంగ్ల వ్యాసానికి "సిద్ధార్థ" అనుసరణ]

**Edited, Printed and Published by NARLA VENKATESWAR RAO at the "Indian Express" Press, Old Madras Club Compound "Clubhouse," Mount Road, Madras**